## మౌలిక సదుపాయాలు కల్పించాలి



నర్సరీని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో శంకర్‌నాయక్

తాండూరు రూరల్, మార్చి 14: గ్రామ పంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని తాండూరు డీఎల్‌పీవో శంకర్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని చిట్టి ఘనాపూర్‌లోని కంపోస్టు షెడ్, నర్సరీతోపాటు మంచినీటి ట్యాంకును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చూసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చొరవ చూపాల న్నారు. గ్రామంలో సేకరించిన తడి,పొడిచెత్తను కంపోస్టు షెడ్లకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో రతన్‌సింగ్ ఉన్నారు.

# వర్షపు నీటిని సంరక్షించుకోవాలి

- కేంద్రీయ భూగర్భ జల బోర్డు రీజినల్ డైరెక్టర్ కృష్ణమూర్తి
- ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రీయ భూగర్భ జల బోర్డు రీజినల్ డైరెక్టర్ కృష్ణమూర్తి



సమావేశానికి హాజరైన అధికారులు, సిబ్బంది

వికారాబాద్, మార్చి 14 : భూగర్భ జలాలను పెంపొందించేందుకు వర్షపు నీటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని కేంద్రీయ భూగర్భ జల బోర్డు రీజినల్ డైరెక్టర్ కృష్ణమూర్తి అన్నారు. గురువారం కలెక్టరేట్ జిల్లా సమాఖ్య భవనంలో భూగర్భ జలాల సమస్యలు, నిర్వహణపై ఉపాధి హామీ క్షేత్రస్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాల ప్రభావం వల్ల ఉపరితల జలం మానవ అవసరాలకు సరిపోవడం లేదన్నారు. ప్రతి నీటి బిందువును ఒడిసిపట్టేందుకు చెక్ డ్యాంల నిర్మాణాలు పెద్ద మొత్తంలో చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. డీఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు చురుగ్గా పాల్గొని భూగర్భ జలాలను పెంపొందించేందుకు తగు కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద పెద్ద మొత్తంలో చెరువులు, కుంటల్లోకి వర్షపు నీరు వచ్చేలా కాలువల ఏర్పాట్లకు కృషి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. శిక్షణా కార్యక్రమంలో భూగర్భ జలాల శాస్త్రవేత్తలు రాణి వి.ఆర్, డాక్టర్ సుధీర్ కుమార్, టి.మాధవ్, యాదయ్య, శరత్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## ఉచిత కంటి పరీక్షలు



కంటి పరీక్షలు చేస్తున్న ఆఫ్తాల్మిక్ నిపుణుడు లయన్ హరినాథ్‌నెహ్రూ

కొడంగల్, మార్చి 14: జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, కందూరి రాంరెడ్డి కంటి ఆసుపత్రి, కొడంగల్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ సీహెచ్‌సీ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మొత్తం 80 మందికి పరీక్షలు నిర్వహించగా, 40 మందికి కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించినట్లు ఆఫ్తాల్మిక్ నిపుణులు తెలిపారు. వీరికి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలను నిర్వహించి, మందులు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, పీఏసీఎస్ అధ్యక్షుడు కటకం శివకుమార్‌తో పాటు ఆఫ్తాల్మిక్ నిపుణుడు హరినాథ్‌నెహ్రూ, లయన్స్‌క్లబ్ సభ్యులు దాసప్పయాదవ్, శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌కుమార్ కులకర్ణి, మురారివాశిష్ట, జయతీర్థాచారి పాల్గొన్నారు.

## పంచాయతీ రికార్డుల తనిఖీ



బషీరాబాద్, మార్చి 14 : మండల పరిధిలోని మం తన్‌గౌడ్, మైల్వార్ గ్రామాలను గురువారం ప్రత్యే కాధికారి, బషీరాబాద్ తహసీల్దార్ వై. వెంకటేశ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పంచా యతీ రికార్డులను తనిఖీ చేశారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ, ఏఎన్ఎం, ఆశలతో సమావేశం అయ్యారు. గ్రామాల్లో మంచి నీటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని బాలింతలకు, గర్భిణీలకు, చిన్నారులకు క్రమం తప్పకుండా ఇవ్వాలన్నారు.

## విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ల పంపిణీ



విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లను పంపిణీ చేస్తున్న చక్రధర్‌రెడ్డి

దోమ, మార్చి 14: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు గతంలో దోమ బాలుర ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి చక్రధర్‌రెడ్డి గురువారం ఆయా పాఠశాలల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, యువకులు విష్ణువర్ధన్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, రాజు, వినయ్, రబ్బానీ పాల్గొన్నారు.

## డీఎస్సీ(ఎస్.జి.టీ)రిక్రూట్మెంట్ ఉచిత కోచింగ్

షాబాద్, మార్చి 14: ఈ నెల 26వ తేది నుండి రంగారెడ్డిజిల్లాలో అన్ని టీఎస్ స్టడీ సర్కిళ్లలో డీఎస్సీ(ఎస్.జి.టీ)రిక్రూట్మెంట్-2024(పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన నోటిఫికేషన్)ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టీ.ఎస్. బీసీ సర్కిల్ డైరెక్టర్ డి. శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ <www. tsbcstudycircle.cgg.gov.in> ద్వారా 14-03-2024 నుంచి 22-03-2024 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5లక్షల లోపు ఉండాలన్నారు. రిజర్వేషన్ ప్రకారం ఎస్.జి.టీ సంబంధించి ఇంటర్మీడియట్, డైట్, టెట్‌లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు. పూర్తి వివరాలకు 040-24071178/040-27077929 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

**వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి**



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్, మార్చి 14 : ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచేందుకు అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్సు హాలు నుంచి అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఏపీవోలు, టీపీలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ వ్యవస్థను బలోపేతం చేస్తూ కూలీల సంఖ్యను పెంచుతూ పనులు చేయించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో జాబ్ కార్డు ఉన్న వారికీ పని కల్పిస్తూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. అనుకున్న అంచనా ప్రకారం కూలీల సంఖ్యను పెంచుకోవాలన్నారు. క్లస్టర్ వారిగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఊరికి ఉపయోగపడే పనులు చేపట్టాలని, గ్రామా పరిధిలో ఉండే చిన్న చిన్న సమస్యలను మండల అధికారుల దృష్టి కి తీసుకురావాలని సూచించారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్త కుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా పైప్ లీకేజీ ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు తెలిపారు. పంచాయతీ సెక్రటరీలు, ఏఈ లు , ఎంపీడీవోల ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని తాగునీటిసమస్య పరిష్కరించే విధంగా ముందు కెళ్లాలని సూచించారు.

ఈ నెల 18 నుంచి మొదలయ్యే పదవ తరగతి పరీక్షలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వ హించాలని కలెక్టర్ ఆదేశించారు . జిల్లాలో మొత్తం 80 సెంటర్లు ఏర్పా టు చేశామని, ఎలాంటి మాస్‌కాపీ జరుగకుండా చూడా లన్నారు. పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు, తాగునీరు, అన్ని సౌకర్యాలు ఉం డేలా చూడాలని, పరీక్షలు ఉన్నన్ని రోజులు మున్సిపాల్టి పరిధిలో, మండల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, విద్యార్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా ఇన్విజిలేటర్లు కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు సెల్ ఫోన్లు తీసుకురాకుండా చర్యలు చేప ట్టాలన్నారు. ప్రతి సెంటర్‌కు ఒక స్పెషల్ అధికారిని నియమించడం జరుగుతుందని, ముందే పరీక్ష కేంద్రాలకు వెళ్లి చెక్ చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, డీఆర్డీఏ శ్రీనివాసులు, జడ్పీ సీఈవో సుధీర్, డీఈవో రేణుకాదేవి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మిషన్ భగీరథ ఈఈ బాబు శ్రీనివాస్, గ్రిడ్ ఈఈ చల్మారెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీవో లు, తహసీల్దార్లు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి: విద్యాశాఖ అధికారి

బండ్లగూడ, మార్చి 14: రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పదోతరగతి పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ నెల 18నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నడటంతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నట్లు మండల విద్యాధికారి రాంరెడ్డి తెలిపారు. శంషాబాద్, గండిపేట్, రాజేంద్రనగర్ మండలాల పరిధిలో మొత్తం 170 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. బాలికలు 4640, బాలురు 4499 మొత్తం 9139 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు అరగంట ముందే హాజరు కావాలని ఈ సందర్భంగా సూచించారు.

### తాగునీటి ఎద్దడి నివారణకు

## చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రామకృష్ణనాయక్

కులకచర్ల, మార్చి 14: వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణ నాయక్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో వంద శాతం పన్నులు వసూలు చేయాలని సూచించారు. అలాగే ఉపాధిహామీ పథకం ద్వారా ప్రతి కూలీకి పని కల్పించాలన్నారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయించి వాటికి బిల్లులు చెల్లించాలన్నారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డిని నిర్మించుకునే విధంగా చూడాలన్నారు.

## ప్రపంచగతిని మార్చిన కార్ల్‌మార్క్స్

**రంగారెడ్డి జిల్లా సీఐటీయూ కార్యదర్శి చంద్రమోహన్**



కాటేదాన్ సీఐటీయూ కార్యాలయంలో కార్ల్‌మార్క్స్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 14: ప్రపంచవ్యాప్తంగా ఎందరో మేధావులు, కార్మిక సంఘాలు, కళాకారులు, రాజకీయ పార్టీలు కార్ల్ మార్క్స్ ఆలోచనల ద్వారా ప్రభావితులయ్యారని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంంద్రమోహన్ అన్నారు. కాటేదాన్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో కార్ల్ హెన్రిక్ మార్క్స్ 141వ వర్ధంతి నిర్వహించారు. సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జాజాల రుద్రకుమార్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ హాజరయ్యారు. మార్క్స్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చరిత్రలో అత్యంత ప్రభావశీలమైన వ్యకిగా మార్క్స్ నిలిచారని అన్నారు. మార్క్స్ ఆధునిక సామాజిక శాస్త్ర నిర్మాతల్లో ఒకరని కొనియాడారు. రష్యా విప్లవం అనంతరం ప్రపంచవ్యాప్తంగా 20వ శతాబ్దంలో అనేక దేశాలు మార్క్సిస్టు దేశాలుగా ప్రకటించుకున్నాయన్నారు. వ్లాదిమిర్ లెనిన్, మావో జాడుంగ్, ఫిడెల్ క్యాస్ట్రో, జోసిప్ బ్రోజ్ టిట్టో, క్వామే క్రుమా లాంటి ప్రముఖులు మార్క్స్ తమపై ఎంతోప్రభావం చూపాడని పేర్కొన్నారని గుర్తుచేశారు. ఆయన రచనలు సమసమాజ నిర్మాణానికి స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జి.కురుమయ్య, సీఐటీయూ రాజేంద్రరనగర్ మండల కన్వీనింగ్ కమిటీ నాయకులు పార్వతి, బజ్జలకూర స్వామి, భాస్కర్, ప్రవీణ్, సచిన్, బాలరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం

పెద్దేముల్, మార్చి 14 : మండల పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన తింసాన్‌పల్లి జెన్నప్ప బుధవారం రాత్రి మృతి చెందాడు. స్థానిక నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. పది వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి,అవుసుల రమేశ్, బాల్‌రెడ్డి, లక్ష్మణ్, మహేష్, డి. శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### నేడు జాబ్ మేళా

మర్పల్లి, మార్చి 14: మండల కేంద్రంలోని ఎంసీఎం ఫంక్షన్ హాలులో జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.

## బావిలో పడి వ్యక్తి మృతి

తాండూరు రూరల్, మార్చి 14: ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన ఘటన కరణ్‌కోట పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై విఠల్‌రెడ్డి కథనం ప్రకారం....తాండూరు మండలం, మిట్టబాసుపల్లి గ్రామానికి చెందిన మంగలి పండరి (56) గ్రామంలో ఈశ్వరమ్మ అనే మహిళ చనిపోతే అంత్యక్రియలకు వెళ్లాడు. ఓ బావి వద్ద ఆయనతోపాటు అదే గ్రామానికి చెందిన నర్సింహులు కూడా ఉన్నారు. నర్సింహులు బావిలో కాళ్లు చేతులు కడుకున్న తర్వాత బయటికి వచ్చాడు. సాయంత్రం అయినా పండరి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు వెతుకుతుండా, 14వ తేదీ ఉదయం 7 గంటల సమయంలో బావిలో ఓ శవం ఉన్నట్లు గ్రామస్తులు గుర్తించి, సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యులు వెళ్లి పరిశీలించగా భార్య మంగలి లక్ష్మి గుర్తించింది. ప్రమాదశ శాత్తు బావిలోని నీటిలో మునిగి చనిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొందని ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఆస్తిపన్ను వసూలు వేగవంతం

### పన్ను చెల్లించని 148 మందికి రెడ్ నోటీసులు



**ఇప్పటి వరకు రూ.18 కోట్ల 84 లక్షల పన్ను వసూలు**

**ఆస్తిపన్ను చెల్లించి అభివృద్ధికి తోడ్పడండి: కమిషనర్ శరత్‌చంద్ర**




బండ్లగూడ, మార్చి 14: ఆస్తిపన్ను చెల్లింపుకు గడువు తేదీ దగ్గర పడుతుండడంతో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పన్ను వసూలులో వేగంపెంచారు. ప్రజలకు ఆస్తి పన్నుపై అవగాహన కల్పిస్తూ పన్ను వసూలుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో పాత బాకాయిదారులకు 90శాతం వడ్డీని మాఫీ చేస్తూ పదిశాతం వడ్డీతో ఆస్తిపన్ను వసులు చేస్తున్నారు. కార్పొరేషన్ పరిధిలోని అన్ని విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బందిని రంగంలోకి దింపి పన్ను వసూలు చేస్తున్నారు. బకాయిపడిన వారి నివాసాలు, కార్యాలయాలకు వెళ్లి పన్ను చెల్లించాలని కోరుతున్నారు. కార్పొరేషన్ పరిధిలో మొత్తం 35వేల మంది ఆస్తి పన్నుదారులు ఉండగా 2023-2024 ఆర్థిక సంవత్సరానికి రూ.28కోట్ల డిమాండ్ ఉంది. ఇప్పటి వరకు రూ.18కోట్ల 84లక్షల ఆస్తిపన్ను వసూలు అయినట్లు అధికారులు వెల్లడించారు. ఇదివరకే పలువురు ఆస్తిపన్ను చెల్లింపుదారులకు డిమాండ్ నోటీసులు అందజేసినట్లు కమిషనర్ శరత్‌చంద్ర తెలిపారు. మొండి బాకాయిదారులకు 148 మందికి రెడ్ నోటీసులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

**అపరాధ రుసుము మాఫీపై ప్రచారం...**

కార్పొరేషన్ పరిధిలో ఈనెల 31లోపు ఆస్తిపన్ను చెల్లించే వారికి 90శాతం వడ్డీని మాఫీ చేస్తూ పదిశాతం వడ్డీతో ఆస్తిపన్ను చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకన్నది. కాగా ఆస్తి పన్నుదారులకు అవగాహన కోసం అన్ని బస్తీల్లో, కూడళ్ల వద్ద పెక్సీలు ఏర్పాటు చేశారు.

**పన్ను చెల్లించి అభివృద్ధికి తోడ్పటునందించండి: కమిషనర్ శరత్‌చంద్ర**



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆస్తి పన్నుదారులు అందరూ పన్ను చెలించి కార్పొరేషన్ అభివృద్ధి తోడ్పటునందిచాలన్నారు. పాత బాకాయిదారులు సైతం 10శాతం వడ్డీతో పన్నులను చెల్లించవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బీఆర్ఎస్‌ని బలోపేతం చేయాలి

- మాజీ సీఎం కేసీఆర్ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడారు..
- పార్టీ మీర్‌పేట మహిళా విభాగం సమావేశంలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

బడంగ్‌పేట, మార్చి 14 : బీఆర్ఎస్‌కు మహిళలంతా అండగా ఉండి, పార్టీ బలోపే తానికి కృషి చేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ డివిజన్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా జమాల్‌పూర్ సునీతా బాల్‌రాజ్ ఎన్నికైన సందర్భంగా గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఇంటికీ తాగునీరందించారని అన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించడానికి కల్యాణలక్ష్మి పథకం ప్రవేశపెట్టారని కొని యాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఔటర్‌రింగ్ రోడ్డు లోపల ఉన్న గ్రామాలకు తాగునీటి కోసం రూ. 1250 కోట్లు కేటాయించారన్నారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలతో రాష్టం అన్ని రంగాల్లో పురోగతి సాధించిందన్నారు. కేసీఆర్ కిట్‌తో ఎంతో మేలు జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని కాపా డారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాయని గుర్తుచేశారు. సాధించుకున్న తెలంగాణను ఏ విధంగా అభివృద్ధి చేయాలో కేసీఆర్ విజన్‌తో పనిచేసి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజలోకి తీసుకువచ్చా రని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు ఎందుకు అందడంలేదో? ఆ పార్టీ నాయకులను నిలదీయాలన్నారు. ప్రజలకు తప్పుడు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదన్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎన్నికైన జమలాపుర్ సునీతకు ఎమ్మెల్యే నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ ఆదేశాల మేరకు పార్టీ బలోపేతం చేస్తున్నామన్నారు.

**సవరణ ప్రకటన**

తేది: 14.03.2024 రోజు బహిరంగ ప్రకటనకు సవరణ ప్రకటన ఏమనగా కీ.శే. ఎరువ పరందాములు తండ్రి నర్సయ్య, R/o చౌదర్‌గూడ గారి వారసులు శ్రీమతి తాడూరి ప్రభావతి, శ్రీమతి గోపుదేవి, శ్రీమతి కోకల అనురాధ, కీ.శే. ఎరువ నర్సింలు మరియు ఎరువ చంద్రశేఖర్. కీ.శే. ఎరువ నర్సింలు వాటాను భార్య శ్రీమతి ఎరువ జగదాంబ పేర మరియు ఎరువ చంద్రశేఖర్ గత కొన్ని సంవత్సరాలుగా అందుబాటులో లేని కారణంగా వారి వాటాను కుమారుడు శివకుమార్ (సవరణ) పై పట్టా మార్పిడి చేయాలని స్లాట్ బుక్ చేయడం జరిగింది. ఇట్టి విషయంలో ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు, అభ్యంతరాలు ఉన్నచో ఈ క్రింద తెలిపిన చిరునామాకు 15 రోజులలో సంప్రదించగలరు.

ఇట్లు:
కందూరి మనోహర్ రెడ్డి, అడ్వకేటు,
షాద్‌నగర్, ఫోన్ నం. 9866638733
తేది: 15.03.2024

**బహిరంగ ప్రకటన**

O.S.No. 214/2023

అల్లూరి అశోక్ కుమార్ ...వాది
మరియు
సత్తయ్య ...ప్రతివాది

To,
సత్తయ్య S/o. లక్ష్మయ్య, నివాసం: రాస్నం గ్రామం, యాలాల్ మండలం, వికారాబాద్ జిల్లా.

ఇందుమూలంగా యావత్ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ అల్లూరి అశోక్ కుమార్ S/o. ఈశ్వరయ్య నివాసం: రాస్నం గ్రామం, యాలాల్ మండలం, వికారాబాద్ జిల్లాలలోగల తాండూర్ గౌరవ జూనియర్ సివిల్ న్యాయస్థానం నందు పై ప్రతివాది అగు సత్తయ్య S/o. లక్ష్మయ్య గారిపైన రాస్నం గ్రామం, యాలాల్ మండలం నందుగల వ్యవసాయ భూమికి సంబంధించిన దావా (O.S.No. 214/2023) వేయడం జరిగింది. మరియు పై ప్రతివాదికి గౌరవ న్యాయస్థానం ద్వారా సమన్లు పంపడం జరిగింది. కానీ అటువంటి ప్రతివాది ఎవరూ లేరు అని సమన్లు తిరిగి పంపడం జరిగింది.

పై దావా విచారణ నిమిత్తం తేది: 28-03-2024 నాడు ఉదయం 10:30 ని.లకు గౌరవనీయ న్యాయస్థానంలో హాజరు అయి వారి అభ్యంతరాలు/ఆక్షేపణలు తెల్పగలరు.

సం/- P. శ్రీనివాస్ రెడ్డి,
R. రాజశేఖర్ రెడ్డి, న్యాయవాదులు
తాండూర్, వికారాబాద్ జిల్లా
సెల్ నం.: 9490915190

గౌరవనీయ న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన ప్రకటించడం జరిగింది.